بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ　　نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ　　وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 29.01.2016 (Telugu)

**ఆధ్యాత్మిక ప్రభావములను అత్యధికముగా స్వీకరించే స్పృహ గలవారు మన జమాఅత్‌లో అధికముగా యుండవలెను. ఫలితముగా నిజమైన నమాజ్ ఏమిటి ? యదార్థమైన ప్రార్థన ఏమిటో ప్రపంచానికి వారు తెలుపగలరు. ఇందుకు ఎటువంటి స్పృహ కలిగించుకోవలసిన అవసరమున్నది.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 29.01.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. అల్లాహ్ తఆలా గుప్తముగా యున్నాడు. కాని అతడు తన శక్తులతో గుర్తించబడును. దుఆ ద్వారా అతని ఉనికిని గుర్తించవచ్చును. రాజు లేదా చక్రవర్తి అయినను ప్రతి ఒక్క మానవుడు తప్పక కష్టములకు గురి అగును. ఫలితముగా అతడు నిస్సహాయ స్థితిని ఎదుర్కొనును. ఇప్పుడేమి చేయాలో అతనికి తోచదు. అప్పుడు దుఆ ద్వారా కష్టములు పరిష్కరించబడును.

అనేక చోట్ల వివిధ పద్ధతులలో విభిన్న కోణములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) దీని ప్రాముఖ్యతను ప్రస్తావించినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సహచరులు దీనిని ఎలా అర్థము చేసుకున్నారనగా వారి సహవాసము వలన దుఆలపై వారికి పూర్తిగా నమ్మకము. విశ్వాసము ఎలా యుండెననగా ఇతరులు కూడ ప్రభావితమయ్యేవారు. అహ్మదీయులతో సత్సంబంధము గల ఇతర మతస్తులు కూడ వీరి దుఆలు చాలా ఆమోదించబడుతాయని భావించేవారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు ఒక సంఘటన వినిపించబడగా చాలా హాస్యించిరి. ఇది హజ్రత్ మున్షి అరూడె ఖాన్ గారి సంఘటన. ఆరంభములో హజ్రత్ మున్షి గారు తరచుగా ఖాదియాన్ వచ్చేవారు. నేను ఖాదియాన్ పోలదలచితిని, కనుక నాకు సెలవు ఇవ్వగలరని ఒక రోజు వారు న్యాయమూర్తిని అభ్యర్థించిరి. అతడు నిరాకరించెను. మున్షి గారిట్లనిరి. సరే నేను నేటి నుండి శాపించడం మొదలు పెడతాను. తుదకు ఆ న్యాయమూర్తికి ఏదో నష్టము వాటిల్లినది. అతడు చాలా భయపడెను. అనంతరం అతను ఎలా ప్రభావితమైనాడనగా నేడు పని తొందరగా ముగించుకోవలెనని ప్రతి శనివారము తన న్యాయస్థాన సిబ్బందితో అతడనేది. ఈ విధముగా మున్షి గారు ఎప్పుడు ఖాదియాన్ పోదలచినా ఆ న్యాయమూర్తి సెలవు ఇచ్చేవారు. వారి దుఆతో అతడిలా భయపడెను. వీరు తమ సత్యత, దుఆల ప్రభావమును ఇతరులపై వేసినారు. ఈ విషయమును మనము నేడు మన ముందుంచుకోవలెను, అల్లాహ్ తఆలాతో సంబంధము ఏర్పరచుకోవలెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ప్రస్తావించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పేరున మరి కొన్ని విషయములను తెలిపెదను. ఇవి మన ఆధ్యాత్మికతలో ప్రగతి, శిక్షణ కొరకు ఎంతో అనివార్యము. ప్రపంచములో వివిధ స్వభావములు, భావనలు గల మానవులుందురు. కొందరి భావనలు అధికం, మరికొందరి భావనలు తక్కువ యుండును. ఈ భావనలో గల తేడాను ఒక ప్రాపంచిక ఉదాహరణతో పోల్చుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పేరున హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనేవారు. ఒక నగరములో కొందరు సమావేశమై నువ్వులు చాలా వేడి అని మాట్లాడుకుండుంటిరి. ఒకరు పావు నువ్వులు తిని అస్వస్థతకు తప్పక గురి అగును. ఈ సంభాషణ మధ్యలో ఎవరైనా పావు నువ్వులు తిన్నచో అతనికి నేను బహుమానమిత్తును. ఒక వ్యవసాయదారుడు అక్కడి నుండి వెల్లుచుండెను. అతడు ముందుకు వచ్చి కొమ్మలతో సహా తినాలా లేదా కొమ్మలు తీసి తినాలా అని అడిగెను. వీరిద్దరి భావనలలో ఎంత తేడా యున్నదో చూడుము. కొందరు పావు నువ్వులు తినుట అసంభవమని భావించుచున్నారు. మరికొందరు కొమ్మలతో సహా తినుటకు సిద్ధముగా యున్నారు.

ప్రపంచములో యున్న తేడాలు వాస్తవానికి భావముల తేడాలు. ఇదే చట్టము ఆధ్యాత్మిక ప్రపంచములో కూడ కొనసాగును. నమాజ్ కొందరిపై ఎక్కువ ప్రభావము వేయును, మరికొందరిపై తక్కువ. కొందరు కేవలం

నమాజ్ మాత్రమే చదువుతారు. బాహ్య రూపంలో నమాజులు చదువుతారు, వంగి, లేచి పోతారు, నమాజ్ ఎలాంటి ప్రభావము చూపదు. ఆధ్యాత్మిక ప్రభావముల సాక్ష్యము కొరకు ఈ సాక్ష్యమే ఆమోదించబడును. వీరిలో ఈ భావము ఎక్కువ యుండును, ప్రభావము ఎక్కువ యుండును, ప్రార్థన ప్రభావము కూడ వీరిపై బహిర్గతమగును. ఆధ్యాత్మిక ప్రభావములను అత్యధికముగా స్వీకరించే స్పృహ గలవారు మన జమాఅత్‌లో అధికముగా యుండవలెను. ఫలితముగా నిజమైన నమాజ్ ఏమిటి ? యదార్థమైన ప్రార్థన ఏమిటో ప్రపంచానికి వారు తెలుపగలరు. ఇందుకు ఎటువంటి స్పృహ కలిగించుకోవలసిన అవసరమున్నది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) ఇట్లు ఉపదేశించేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సంఘటన ఇట్లు తెలిపిరి. అరబ్బీ వ్యాకరణలో గొప్ప విద్యావంతులైన ధార్మిక పండితులు మౌల్వీ ఖాన్ మలిక్ గారుండిరి. ఎక్కడి నుండో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ప్రస్తావన విని వారు ఖాదియాన్ వచ్చిరి. వారి విషయములను విని విశ్వసించిరి. తిరుగు ప్రయాణంలో వారు లాహోర్ చేరుకోగా తమ శిశ్యువునిగా యుండిన రాజస్థాన మస్జిద్ లో పాఠము చెప్పే మౌల్వీ గులాం అహ్మద్‌ను కలిసిపోదామని భావించిరి. ఎక్కడి నుండి వచ్చుచున్నారో తెలుపగలరని మౌల్వీ గులాం అహ్మద్ గారు మౌల్వీ ఖాన్ మలిక్ గారిని వాకబు చేసిరి. ఖాదియాన్ నుండి అని వారినిరి. వారు చాలా ఆశ్చర్యపడి ఖాదియాన్ నుండా ? అనిరి. అవును ఖాదియాన్ నుండే, మిర్జా గారి శిశ్యరికము స్వీకరించుటకు వెళ్లితినని వారనిరి. వారిలో ఏ విశిష్టత చూచిరని మీరు శిశ్యరికము స్వీకరించుటకు ఎందుకు వెళ్లినారు. మీరే గొప్ప పండితులని వారనిరి. మౌల్వీ ఖాన్ మలిక్ గారు పంజాబీ (భాషలో) ఇట్లనిరి. 'నీవు నీ పని చూసుకో, నీకు వ్యాకరణ ప్రాథమిక సూత్రములు కూడ రావు'. ఇటువంటి సత్యస్వాభావికులు కూడ యుండిరి. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) బైఅత్‌లో చేరేవారు. విద్యపై గర్వము, మొండితనము లేకుండెను.

ఇలాగే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) మరో సంఘటన ఇట్లు తెలిపేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) హయాంలో ఒక అరబ్ వచ్చెను. వీరికి సందేశము అందించాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కొందరిని నియమించిరి. పది రోజుల వరకు మాట్లాడినా ఎలాంటి ప్రభావము పడలేదు. చివరికి ఇతడు ఎంతో ఉత్తేజము కలిగిన వ్యక్తి. సందేహము అడిగేవారిలా లేడు, ఇతనికి సత్యము తెలుసుకోవాలని యున్నట్లున్నదని ప్రచారము చేసే మిత్రులు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)నకు తెలిపిరి. వారు దుఆ చేసిరి. అతనికి మార్గదర్శనము లభించునని వారికి తెలుపబడెను. అల్లాహ్ మహిమతో అదే రాత్రి అతను ఏదో ఒక విషయముతో ప్రభావితమై ఉదయం బైఅత్ చేసి వెళ్లిపోయెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్ సందర్భమున అనేక బృందములకు అతడు సందేశము అందించెను. ఒక బృందము వారు అతన్ని కొట్టి కొట్టి స్పృహ కోల్పోయే టట్లు చేసేవారు. అతనికి స్పృహ రాగానే మరో బృందము వద్దకు వెళ్లి సందేశమందించేది. అసలు విషయమేమనగా అల్లాహ్ తఆలా హృదయములను తెరిచినప్పుడు తెరుచుకొనును. అనంతరం ఎంతటి స్ఫూర్తిదాయకమైన ఉత్తేజము కలుగుననగా వారెవరిని లెక్క చేయరు.

బాలలతో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) సంబంధము ఎలా కలిగియుండేవారో, ఎలా వారి శిక్షణ పట్ల శ్రద్ధ చూపేవారో తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఆట పాటలతో చేసినదే నిజమైన శిక్షణ. అనగా ఆడుతూ పాడుతూనే శిక్షణ అగును. చిన్నప్పుడు కథల ద్వారా అతనికి శిక్షణ ఇవ్వవలెను. పెద్ద వ్యక్తికి కేవలము ఉపదేశము సరిపోవును. కాని చిన్నప్పుడు కథలు తప్పక అవసరముండును. అసత్య కథలు అవసరముండవు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మాకు కథలు వినిపించేవారు. ఒకసారి హజ్రత్ యూసుఫ్ కథ తెలుపగా మరోసారి హజ్రత్ నూహ్ కథ వినిపించేవారు. మరొక్కసారి హజ్రత్ మూసా సంఘటన తెలుపేవారు. కాని అవి నిజమైన సంఘటనలు అయినను అవి మాకు కథలే అనిపించేవి. బాల్యములో విద్యకు మంచి మార్గము కథలే. కొన్ని కథలు అనర్థము, వ్యర్థముగా యుండును. కాని సద్గుణములు నేర్పు, గుణపాఠము తెలుపు కథలు కూడ యుండును. బాలుని వయసు చిన్నగున్నప్పుడు ఈ పద్ధతిలోనే బోధించబడును. అతను కొద్దిగా అభివృద్ధి చెందిన తరువాత అతని విద్యా బోధనకు మెరుగైన మార్గములు ఆటలు. ఇతడు అధికముగా ఆడుతున్నాడని కొందరు తల్లిదండ్రులు అందురు. టి.వి. ఆటలు కాక మైదానములో ఆడుటకు పోయినచో బాలున్ని నివారించకూడదు. పుస్తకముల నేర్పించబడే విద్యే ఆటల ద్వారా నేర్పించబడును. కనా కథల కాలము ఆటల కంటే ముందటి కాలము.

తండ్రులు కూడ పిల్లలకు సమయము కేటాయించవలెను. తల్లిదండ్రులిద్దరు కలిసి పిల్లల శిక్షణపై శ్రద్ధ వహించవలెను. వారితో మిత్రుత్వ సంబంధములు కొనసాగించవలెను. వారిని మంచిగా తీర్చిదిద్దవలెను. వారిని తమతో కలుపుకొన్నచో నిశ్చయముగా తల్లిదండ్రులకు ఎదురయ్యే అనేక శిక్షణా పరమైన సమస్యలు పరిష్కారమగును. ఈ కాలములో తల్లిదండ్రులు పిల్లలు అల్లరి చేయకూడదని వారిని విడిగా కూర్చోబెట్టెదరు, వారి చేతిలో ఐపాడ్ ఇత్తురు లేదా కంప్యూటర్‌పై కూర్చోబెట్టుదురు లేదా టి.వి. ముందట కూర్చోబెట్టుదురు. అక్కడ మంచి ప్రసారములు

వచ్చినచో సరే. లేనిచో కొన్ని సార్లు సమయము మాత్రమే వృధా అగుచుండును. చిన్న పిల్లలను వాస్తవానికి కూర్చోబెట్టకూడదు. చాలా సమయము కూర్చున్నచో చూపుపై ప్రభావము పడును. రెండు సం॥ల కంటే చిన్న పిల్లలను కూర్చోబెట్టకూడదని వైద్యులు సూచింతురు. లేనిచో వారి ఆలోచనలలో ప్రభావము పడును. కొన్ని సార్లు చెడు ఆలోచనలు కలుగను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మాకు కథలు వినిపించేవారు. కథలు వినిపించే లాభము అప్పుడు కూడ కలుగును. అప్పుడు వారు కథలు వినిపించనిచో మేము అల్లరి చేసేవారము. వారు పని చేయలేకపోయేవారు. కనుక మా ఉత్సాహమును కొనసాగించుటకు మాకు కథలు వినిపించి మౌనముగా యుంచేవారు. అందుకే రాత్రి సమయములో సమయమున్నచో మాకు కథలు వినిపించేవారు. తద్వారా మేము నిద్రించిన తరువాత వారు పనిచేసుకోగలరు. ఇప్పుడు కొన్ని వస్తువులు వచ్చినందున తల్లిదండ్రులు శిక్షణపై ఒకటి కష్టపడరు, రెండవది పిల్లలతో వారి సంబంధములు తగ్గిపోవును. ఇటువైపు శ్రద్ధ వహించవలెను.

వినాశనమునకు దారి తీయకూడని స్నేహములు సదా యుండవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు తెలిపేవారని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సంఘటన ఇట్లు వినిపించిరి. ఇదొక చిన్న కథ. ఒక వ్యక్తికి ఎలుగుబంటితో స్నేహముండెను. అతడు దానిని పోషించెను లేదా ఏదో ఆపద సమయంలో దానిని ఆదుకొనెను. కనుక అది అతని దగ్గర కూర్చునేది. వాస్తవమును వివరించుటకు తెలిపిన ఇదొక చిన్న కథ. అనగా మానవుడు జంతువులను పోషించి తనతో కలుపుకొనును కూడ. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పేరున ఒక కథ చెప్పడమనగా వాస్తవమును తెలుపుటకు లేదా ఉపదేశము పొందుటకు తెలుపబడిన ఒక సంఘటన అని భావించవలెను. ఎలుగుబంటి ఆ వ్యక్తికి మిత్రునిగా యుండెను. అతని వద్దకు వచ్చేది. ఒక రోజు అతని తల్లి వ్యాధికి గురికాగా ఆమె వద్ద కూర్చొని ఈగలు వాలకుండా విసనకర్ర ఊపుచుండెను. దైవికముగా అతనికి ఏదో అవసరము వలన బయటికి పోవలసి వచ్చెను. నీవు ఈగలు రానివ్వకు, నేను బయటికి వెళ్లొస్తానని అతడు సంజ్ఞ చేసెను. ఎలుగుబంటి వినమ్రతతో ఆ పని మొదలు పెట్టెను. కాని మానవుని, జంతువు పనిలో తేడా యుండును. మానవుడు ఎంత సులభముగా చేయి ఊపగలడో అంత సులభముగా జంతువులు ఊపలేవు. అది ఈగ ఊపినా మరల వచ్చి కూర్చొనేది. మరల ఊపినా మరల వచ్చి కూర్చొనేది. ఈగ పదే పదే నా మిత్రుని తల్లిపై వాలడం వలన ఆమెకు ఇబ్బంది కలుగుతుందని భావించి, ఈగను చంపుటకు ఒక పెద్ద రాయి తీసుకొని కొట్టెను. ఈగ చనిపోయెను, కాని అతని తల్లికి కూడ ఛిద్రమయ్యెను. దీని భావార్థమేమనగా కొందరు అవివేకులు స్నేహము చేయుదరు, కాని స్నేహమును ఎలా కొనసాగించాలో తెలియదు. వారు కొన్ని సార్లు లాభము చేకూర్చినా నష్టమే జరుగును.

స్నేహములు అల్లాహ్ తఆలా సామీప్యమును అందించినప్పుడు మిత్రులకు లాభము కలుగును. కొన్ని సార్లు మిత్రులకు నష్టము కూడ కలిగించును. అందుకే మిత్రుల హక్కులు చెల్లించేటప్పుడు తెలివిని కూడ వినియోగించవలెను, మనోభావాలను కూడ అదుపులో వుంచుకోవలెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లు వినిపించినట్లు నాకింకా గుర్తున్నది. ఒక వ్యక్తికి ఎలుగుబంటితో స్నేహముండెను. ఎలుగుబంటితో స్నేహమున్న నీవు కూడ మనిషివేనా ? అని అతని భార్య ఎల్లప్పుడు ఎత్తిపొడిచేది. ఒక రోజు బాధ కలిగించే ఆమె మాటలు అధికమై, గట్టిగా అన్నందున ఎలుగుబంటికి కూడ వినిపించెను. అప్పుడు ఎలుగుబంటి ఒక ఖడ్గము తీసుకొని నా తలపై కొట్టమని ఆ మిత్రునితో అనెను. ఈ సంభాషణతో ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఒకరు ఎలుగుబంటి రూపములో యుండగా మరొకరు మానవ రూపంలో యుందురని చెప్పుటకే ఇది కథ మాత్రమే. ప్రతి ఒక్కరికి స్వభావముండును. మానవులలో కూడ అనేకులు ఎలుగుబంట్లుందురు. కొందరు మానవులనబడి కూడ పశువులుగా యుందురు. ఆ వ్యక్తి ఎంతో నిరాకరించినా ఆ ఎలుగుబంటి నా తలపై కొట్టమని పట్టుబట్టెను. చివరికి అతడు ఖడ్గము తీసుకొని ఎలుగుబంటి తలపై కొట్టెను. అది రక్తసిక్తమై అడవిలోకి వెళ్లిపోయెను. ఒక సం॥ తరువాత వచ్చి ఎక్కడైనా గాయము గుర్తు యున్నదా నా తల చూడమని మిత్రునితో అనెను. చూడగా ఎక్కడా గాయము గాని, గుర్తు గాని లేకుండెను. అడవిలో కొన్ని మొక్కలుండును, నేను వాటితో చికిత్స చేసుకున్నాను. గాయము మంచిగైనను  కాని నీ భార్య మాట్లాడిన విషయములు గాయమై నేటికి నా హృదయంలో పచ్చగా యున్నవని ఎలుగుబంటి అనెను. కొన్ని సార్లు ఖడ్గ గాయము కంటే మాటల గాయము శక్తివంతమై యుండును. ఎన్నడు మరచిపోని గాయము చేయును. సమాజ శాంతి భద్రతల కొరకు పరస్పరము ఇతరుల మనోభావాలను గౌరవించుటకు శ్రద్ధ వహించవలెను. సదా గాయములు పచ్చగా యుండే బాణములు నాలుకతో సంధించకూడదు. ఈ పాఠమును ప్రతి అహ్మదీ సదా గుర్తుంచుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను నమ్మిన తరువాత తన విశ్వాసమును రక్షించుకొనుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. కొన్ని సార్లు చిన్న చిన్న విషయములే విశ్వాసమును వృధా చేయును. ఎందుకనగా అల్లాహ్ తఆలా అభీష్టమునకు వ్యతిరేకంగా మాట్లాడినచో విశ్వాసము వృధా అగును. కనుక సదా ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

దైవ స్మరణ వైపు సూచించు హ(జ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పేరున హ(జ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒక మహా వ్యక్తి సామెత 'చేతితో పని-హృదయములో దైవ స్మరణ' ను హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వినిపించేవారు. అనగా మానవుని చేతులు పనిలో నిమగ్నము కావలెను. కాని అతని హృదయము దేవుని వైపు దృష్టి కలిగియుండవలెను. మరో మహా వ్యక్తి గురించి ఇట్లు ప్రాచుర్యం గలదు. నేను ఎన్ని సార్లు అల్లాహ్ తఆలాను స్మరించవలెనని ఒకరు వారిని అడిగిరి. ఆరాధ్య దైవము పేరును లెక్కించి స్మరింతువా? అని వారు బదులిచ్చిరి. అనన్యమైనదే నిజమైన స్మరణ. కాని ఒక నిర్ణీత సమయము కేటాయింటం వలన ఆ సమయములో మానవుడు ఇతర పనుల నుండి దూరముండును. ఈ రెండు పద్ధతులు సరైనవే. కనుక నిర్ణీత విధానములో కూడ దైవ స్మరణ జరగవలెను. ఈ కాలములో ప్రపంచ పనులలో నిమగ్నమైన వారికి ఈ విషయము తెలియదు. కనుక ఎట్టి పరిస్థితిలోనైనా సమయము కేటాయించవలెను. అనుక్షణం కూడ అల్లాహ్ తఆలాను గుర్తు చేయవలెను. అతని అనుగ్రహములు, ఉపకారములను పదే పదే స్మరించవలెను. ధర్మ విషయములను శ్రద్ధతో విని, వాటిని గుర్తుంచుకొనుటకు ప్రయత్నించుట, అనంతరం వాటిని ఆచరించుట ఒక అహ్మదీయుని ధ్యేయము కావలెను. ఖుత్బాలను వినుట, ఉపన్యాసములను వినుట, సమయమును బట్టి పుస్తకమును చదువుట, తాత్కాలిక ప్రభావమును స్వీకరించి దానిని గుర్తుంచుకోక పోవడం, ఆచరించక పోవడం వలన మానవునికి ప్రయోజనము కలుగదు. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పుస్తకములను చదువుట, వాటితో లబ్ది పొందుట జమాఅత్ అత్యంత బాధ్యతలలో ఒకటి. కాని ఆనందము పొందుటకు మాత్రమే మీరిలా చేయకుము. లబ్ది పొందుటకు, ఆచరించు ఉద్దేశముతో ఈ విషయముల వైపు మీరు శ్రద్ధ వహించుము. ఆనందము పొందుటకు మీరు పవిత్ర ఖుర్ఆన్ మొత్తం పఠించినను మీకెలాంటి ప్రయోజనము కలుగదు. కాని మీరు అల్లాహ్ తఆలా లక్షణములను పరిశీలించుచు ఒక్క సారి కూడ సుబ్హానల్లాహ్ అనినను మిమ్ములను ఎక్కడి నుండి ఎక్కడికో చేర్చును. హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సారి సమావేశములో ఇట్లనిరి. ఒక్కో సారి మనము స్మరింతుము. ఒక్క స్మరణతోనే మనము ఎంతో ప్రగతి సాధింతుము. నేను ఆ సమావేశములో లేకుంటిని. ఈ విషయము విని ఒక నవయువకుడు నా వద్దకు వచ్చి నేడు హ(జ్రత్ గారు ఏమన్నారో తెలియదు అని అనెను. అతనికి అనుభవము లేకుండెను కాని నేనీ విషయములో అనుభవము కలిగియుంటిని. పగలంతా సుబ్హానల్లాహ్ అన్నను అతనికి ఏమి లభించేది కాదు. కాని నేను నా స్వంత అనుభవముతో చెప్పుచున్నాను. అనేక సార్లు ఇట్లు జరిగినది. సుబహానల్లాహ్ అనగానే నేను ఇంతకు ముందుగా లేను, మరో విధముగా తయారైనట్లు భావించితిని. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అంశమును ఎంత గొప్పగా తెలిపినారో చూడుము. నేనప్పటి వరకు బుఖారి చదవలేదు. కాని నా అనుభవము సరిగ్గానే యుండెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. రెండు వాక్యములు దయామయుడైన అల్లాహ్‌కు చాలా ఇష్టమైనవి. నాలుకపై అతి తేలికైనవి. ఎలాంటి భారము లేకుండా మానవుడు వాటిని సులభముగా ఉచ్ఛరించగలడు. కాని ప్రళయ దినమున కర్మలను జోకు సమయము వచ్చినప్పుడు చాలా భారముగా యుండును. అవి యున్న వైపు త్రాసు వంగిసోవును. అవేమిటి ? سبحان الله وبحمده سبحان الله العظيم ఇట్లనిరి. ఈ వాక్యములను చదువు అలవాటు నాకున్నది. కొన్ని సార్లు ఒక్క సారి చదవగానే నా ఆత్మ ఎక్కడికో ఎగిరి పోవును.

మనము శ్రద్ధతో అల్లహ్ తఆలా ఆజ్ఞలను పరిశీలించి, ఆచరించుట ముఖ్యము. కొన్ని సార్లు హృదయపూర్వకముగా చేసిన దైవ స్మరణ తన ప్రభావము చూపునుట్లు తెలియును. అల్లాహ్ తఆలా మనందరికి ఈ అనుగ్రహము ప్రసాదించుగాక! ఒక వైపు మనలో ఆచరణ శక్తిని పుట్టించి, అల్లాహ్ తఆలా ప్రీతిని అందించుచు, మరో వైపు మన ఆత్మను ఉన్నత శిఖరములకు తీసుకెల్లు, అల్లాహ్ తఆలా సామీప్యమును కలిగించు విధముగా మనము అతన్ని స్మరించువారమగుదుము గాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

..............................................................................

..............................................................................

..............................................................................